# ఆత్మావలోకనం

-గుమ్మా నిత్యకళ్యాణమ్మ

రేఖ ఎంత తొందరగా లేచి తన పనులు పూర్తి చేసుకున్నా ఒక్కొక్క రోజు ఆమె టెన్షన్ భరించవలసి వస్తుంది. అలారం పెట్టుకుని అయిదు గంటల కల్లా నిద్రలేస్తుంది. కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి పాలబూత్ నుంచి పాలు తెస్తుంది. ఏడు గంటల ప్రాంతంలో స్కూలుకి వెళ్ళే కూతురు సీమకోసం ఏదో టిఫిన్ చేస్తుంది. గడియారం అప్పటికి ఆరు గంటలు చూపుతోంది. సీమను లేపడానికి బెడ్ రూమ్ లోనికి వెళ్తుంది. సీమ ఆమె తండ్రి శ్యామ్‌సుందర్ మంచి నిద్రలో ఉంటారు. ఏడాది నిండని కిరణ్ కూడా నిద్రలో ఉంటాడు. హాయిగా నిద్రపోతున్న కూతుర్ని నిద్రలేపడానికి ఆమెకు మనస్కరించదు. కాని తప్పదు దాన్ని లేపుతూ ఉంటే కిరణ్ లేచిపోతాడు.

అమ్మో... ఇప్పుడు వాడు లేస్తే? వాడి దగ్గరకెళ్ళి మెల్లిగా జోకొడుతుంది. తల్లి స్పర్శ తగలగానే వాడు తిరిగి పడుక్కుంటాడు.

సీమను స్నానం చేయించి డ్రెస్ వేస్తుంది. ఈ పబ్లిక్ స్కూళ్ళతో వచ్చిన చిక్కే ఇది. రోజూ తప్పనిసరిగా యూనిఫాం ఇస్త్రీ చెయ్యాలి. బూట్లు నిగనిగలాడుతూ ఉండాలి. తను ప్రభుత్వ పాఠశాలలో చదివింది. ఎలాంటి బట్టలు వేసుకున్నా అడిగేవారు కాదు.

అరకిలోమీటరు దూరంలో ఉన్న బస్‌స్టాపుకి తీసుకువెళ్తుంది. తన తండ్రి తనను మోటారు బైక్ మీద తీసుకువెళ్తే బాగుంటుందని సీమ ముచ్చట పడుతుంది. కాని అతను చిన్నపిల్ల మనసు గుర్తిస్తాడా? తన నిద్రపాడవుతుందంటారు. మరలాంటి మనిషి తన పనుల్లో మాత్రం ఏం సహాయం చేస్తారు? ఆ బస్సు ఠంచనుగా ఏడూపదికి వస్తుంది. క్షణం ఆలస్యం అయినా ఆగదు. అలాంటి పరిస్థితి వస్తే భర్తను లేపాలి. అతను మండిపడతాడు. అందువలన రేఖ గడియారం చూస్తూనే పనులు చేస్తుంది.

దానిని స్కూలు బస్సులో ఎక్కించే సరికి సత్య నారాయణ వ్రతం గుర్తుకొచ్చి 'ఇతిద్వైనికవురాణే ప్రథమోధ్యాయః' అని తృప్తిపడుతుంది.

ఆ తృప్తి ఎంతసేపు?

తమకోసం వంట చేసుకోవాలి.

తల్లి పక్కలో లేకపోతే కిరణ్ ఎంతసేపు పడుక్కుంటాడు? లేస్తాడు. వాడి ఏడుపుకి తెలివి వచ్చిన శ్యామ్‌సుందర్ వాడిని తీస్తాడా? ఊహు. 'నీ కొడుకు ఏడుస్తున్నాడు రేఖా' అంటూ బిగ్గరగా అరుస్తారు. ఆ అరుపుకి బాబు లేచి మంచం మీద కూర్చుంటాడు. ఏడుపు తారస్థాయికి చేరుతుంది. కుక్కరు ఎక్కిస్తున్నా, కూరలు తరుగుతున్నా మధ్యలే లేవవలసిందే.

వాడినెత్తుకునే పనులు చేయాలి.

ఎనిమిదిన్నరకల్లా అతను లేస్తారు. కాలకృత్యాలు తీర్చుకుని న్యూస్‌పేపరు పట్టుకుంటారు. ఫ్లాస్కులోని టీ ఓ కప్పు అతనికిస్తుంది. మరో కప్పులో తాను పోసుకుని భర్త దగ్గర కూర్చుని తీరికగా త్రాగుతుంది. ఆ తీరిక అయిదు నిముషాలే. ఆ అయిదు నిమిషాల్లో భర్తతో ఇంటి విషయాలు ముచ్చటించే ప్రయత్నం చేస్తుంది. పేపరులో లీనమై ఉన్న భర్త తను చెప్పింది విన్నాడో లేదో అన్న అనుమానం రేఖకుండనే ఉంటుంది.

తను చెప్పింది అతను వినలేదని ఆ సాయంత్రం తెలుస్తుంది. "ఏమండి సాయంత్రం ఆఫీసు నుంచి

## చిరునవ్వు

నీకంటే ముందు నీ చిరునవ్వు
తీవెలా నా మీదికి పాకుతూ పోతోంది
పండిన చేనులా గుండెల్ని
జీవన సౌందర్యంతో నింపుతోంది
అది హృదిని కౌగిలించుకొని
సరికొత్త భావాల తారలకు జన్మనిస్తోంది
చీకటి నా మీద వాలితే
మెర్క్యురీ లాటి నీ చిరునవ్వు
నన్ను కడిగి వెలుతోంది
నీ చిరునవ్వే నా గుండెల్లో
శ్వాసై జీవిస్తోంది
ఆ చిరునవ్వే అనంత చైతన్యమై
నన్ను నడిపిస్తోంది

-జి. నరసింహమూర్తి

వస్తూ పంచాదార తీసుకురండి అని చెప్పాను. తెచ్చారా?" అని అడుగుతుంది.

"ఎప్పుడు చెప్పావు? చెప్తే తెచ్చి వుండేవాడిని కదా. కిరాణాషావు దగ్గర రంగారావు కనిపిస్తే వాడితో మాట్లాడుతూ పదిహేను నిముషాలు అక్కడే ఉన్నాను" అంటాడు.

"ఔనులెండి, పేపరు కళ్ళ ముందుంటే మీ చెవులు మనస్సు నా మాటలు వింటాయా? చెప్పడం నా బుద్ధితక్కువ. ఇప్పుడు మీరు వెళ్ళి తెస్తారా? నా చావు నన్ను చావమంటారా? పంచదార నిండుకుంది."

"సారీ, ఈరోజు కంపెనీ పనిమీద రెస్ట్‌లెస్‌గా తిరిగాను. నాకు వెళ్ళే ఓపిక లేదు. అయినా నిన్నెందుకు చావమంటాను. నిన్ను పెళ్ళాడింది చంవుకోవ డానికా?"

"తెలుసు, ఎందుకు పెళ్ళాడోరో ఇద్దరు పిల్లలు వుట్టిన తరువాత కూడా తెలుసుకోలేని మూర్ఖు రాలినా?" అంది రేఖ.

ఉద్యోగం చేస్తున్న ఆడవాళ్ళ భారం భర్తలు కొంత మేరకు భరించాలనుకుంటుంది. కాని శ్యామ్‌సుందర్ ఏ పని చెయ్యడు. తను మరయంత్రంలా సతమతమౌతోంది. ఈమధ్యనే కలర్ టీవీ కొన్నది. పట్టుమని పది నిముషాలు చూడగలుగుతున్నదా?

తొమ్మిది గంటలు కావడానికి పది నిముషాలుండనగా రెండో అధ్యాయం పూర్తయి అవనట్లుంటుంది. అదిగో అదే రేఖకు కష్టదాయకమైన సమయం. టెన్షన్ కలిగించే సమయం.

ఇద్దరి టిఫిక్ బాక్సులు రెడీ చేస్తుంది. తను బట్టలు వేసుకుంటుంది. అప్పటికే శ్యామ్‌సుందర్ టిఫిన్ చేసి రెండో మారు టీ త్రాగి ఎప్పుడు బయటపడనా అని నిముషాలు లెక్కపెడుతూ ఉంటాడు.

రేఖ కళ్ళు మాత్రం గుమ్మంవైపే ఉంటాయి.

సరళ ఆ ఇంటిలో పనిపిల్ల. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులు. శ్యామ్‌సుందర్ తొమ్మిది గంటల పది నిముషాలకు, అతను వెళ్ళిన అయిదు నిముషాల అనంతరం రేఖా ఆఫీసులకు బయలుదేరాలి. శ్యామ్ సుందర్ మోటారు సైకిల్ మీద వెళ్తాడు. రేఖ మాత్రం సిటీ బస్సుల్లోనే వెళ్ళాలి. తొమ్మిది ఇరవైకి ఇంటి నుంచి బయలుదేరితేనే ఆమె టైముకి ఆఫీసులో ఉంటుంది. ఏమాత్రం ఆలస్యం అయినా అటెండెన్స్ రిజిస్టర్‌లో ఎర్రక్రాసు పడుతుంది. అలా వరసగా రెండు మూడు రోజులైతే చీవాట్లు తప్పవు.

గడియారం విశ్రాంతి లేకుండా నడుస్తూనే ఉన్నది. ఊహూ, రేఖ దృష్టిలో పరుగులు పెడుతున్నది.

"ఏమండీ! నాదో చిన్న రిక్వెస్టు. సరళ రావటంలో ఎందువలనో ఆలస్యం అయింది" అంది రేఖ.

పనిలో పెడుతున్నప్పుడే రేఖ సరళకు అన్ని తాకీదులూ ఇచ్చింది.

"సరళా! మేం ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. చంటి పిల్లాడిని నీకు అప్పజెప్పి వెళ్తాను. నీవడిగిన జీతం ఇస్తాను. మధ్యాహ్నం భోజనం ఉంటుంది. నువ్వెన్ని మార్లు టీ త్రాగినా నాకు అభ్యంతరం లేదు. ఆరు దాటిన తరువాతే నేను వస్తాను. అంతవరకు బాబును జాగ్రత్తగా చూసుకోవాలి. వేళకు పాలు పట్టాలి. వాడు బట్టలు పాడుచేసుకుంటే మార్చాలి."

సరళకు పదిహేనేళ్ళు ఉంటాయి.

అది సరేనని బుర్ర ఊపింది.

సరళ వేళకే వస్తుంది. తను ఇంటికి వచ్చేసరికి

# గజల్

**కా**లానికి, ఆగేడి స్వాతంత్ర్య మెక్కడిదే కోయిల
మనిషి జీవితం పరుగు పందెమయ్యెనే కోయిల
రాజకీయం, రాజై రోజును కాలచక్రంలో తిప్పుతోంటే
మనుషులేందే పలు రంగులై వెలుగుతున్నారు కోయిల
విశ్వమంతా ఉండై అరచేతిలో అమరిపోతుంటే
కోరికలు అదుపు తప్పిన గుర్రాలౌతున్నవే కోయిల
అధికారం, ప్రజల మమకారమని ఎంచి
వాళ్ళ సేవలో పరవశించేదెవరే కోయిల
స్వార్థం, మెదడు వేదికెక్కి తైతెక్కలాడుతోంటే
విలువల వలువలు కాస్తా జారిపోతున్నవే కోయిల
కనుల కొలనుల్లోకి కన్నీరు వరదై చేరుతున్నా
బడుగు గుండెపై బతుకు మొక్క మొలవదేమి కోయిల
ఏడాదిలో రెండుమార్లు జెండా ఎగురు వేస్తున్నా ఓ పృథ్వీ
మా బతుకుల్లో బానిసత్వపు ఛాయలు చెరగవేమి కోయిల

**-యస్. ఆర్. పృథ్వి**

బాబు కిలకిల నవ్వుతూనే ఉంటాడు. సీమ కూడా సంతోషంగానే ఉంటోంది. సరళకు పిల్లల్ని అప్పగించి తను తప్పు చేయలేదని రేఖ తృప్తిపడేది.

సరళ ఆలస్యం చేసిన రోజు రేఖకు టెన్షన్.

"సారీ, నీ రిక్వెస్టు నాకు తెలుసు. సరళ వచ్చే వరకు నేను ఆగాలి. ఆ తరువాత నిన్ను మీ ఆఫీసులో డ్రాప్ చేసి అప్పుడు నేను నా ఆఫీసుకి వెళ్ళాలి. ఈ ఒక్క కోరిక కాక మరేదైనా కోరుకో. నేను కాదనను. మా ఎండి చండశాసనుడు" అంటాడు శ్యామ్‌సుందర్.

రేఖకు చిర్రెత్తుకొస్తుంది.

ఇంతకాలం డొక్కు స్కూటరు మీద తిరిగేవాడు. తన దబ్బుతో కొన్న బైక్ అది. నేను కోరిన కోరికలో తప్పేముంది. తనలాగే నేనూ ఆఫీసుకు టైముకి వెళ్ళాలే. ఉద్యోగం చేసే భార్య కావాలి. కాని ఆమెకు సహాయం చెయ్యడు.

"మా ఆఫీసరూ చండశాసనుడే. ఏమండీ! ఈరోజు మా ఆఫీసులో ఒక మీటింగ్ ఉంది. దానికి సంబంధించిన ఫైళ్ళు నా అల్మారాలో ఉన్నాయి. నేను వేళకు వెళ్ళకపోతే కొంప మునుగుతుంది. నన్ను డిస్మిస్ చేస్తాడు."

"రేఖా! నీకసలు బుద్ధిలేదు. అంత ఇంపార్టెంట్ ఫైల్సు నీ దగ్గరెందుకుంచుకున్నావు? మీ సూపరింటెండెంట్‌కో లేక ఆఫీసరుకో ఇచ్చి ఉండాలని తెలయదా? ఒక్కొక్క రోజు టైముకి వెళ్ళడం నీకు కుదరదే!"

"ఔనండి, నేను ఆ ఫైళ్ళు వాళ్ళకివ్వాలనే అనుకున్నాను. ఎవరూ తీసుకోలేదు. ఇది నీ సబ్జెక్టు, నువ్వే హేండిల్ చెయ్యాలి అన్నారు" అంది ఏడుపు ముఖంతో.

"రేఖా! అది నీ ప్రాబ్లమ్. నేను ఏమి చేయలేను, వస్తాను" అంటూ శ్యామ్‌సుందర్ లేచాడు.

భర్త అలా వెళ్ళిపోతూ ఉంటే బేలగా నిల్చుండిపోయింది.

శ్యామ్‌సుందర్ వీధిలోనికి వెళ్ళి మోటార్ బైక్ హారన్ మ్రోగించాడు.

భర్త తన పరిస్థితిని అర్థం చేసుకున్నాడు, తనకోసం ఆగుతాడు అని భావించి సంతోషపడి పరుగున అతని దగ్గరకు వెళ్ళింది.

"రేఖా! నువ్వేం బెంగపడకు. అవసరమైన ఫైళ్ళు నీదగ్గరున్నాయంటున్నావుగా! మీ ఆఫీసరు నీ కోసం కారు పంపిస్తాడు. అప్పటికి సరళ వస్తుంది. దర్జాగా ఈరోజు కారులో వెళ్ళు" అంటూ స్పీడుగా వెళ్ళిపోయాడు.

కారు పంపిస్తారు. కారులో వచ్చినతను తనను డిస్మిస్ చేసిన ఉత్తర్వు తెస్తాడు. గోవిందా ఈ రోజుతో ఉద్యోగం హుష్‌కాకి అవుతుంది అనుకుంది రేఖ.

రేఖలాగ ఉద్యోగాలు చేస్తున్న ఆమె స్నేహితురాళ్ళు పెళ్ళిళ్ళు కాగానే ఉద్యోగాలు వదిలేశారు.

"అనసూయ! అంత మంచి ఉద్యోగం ఎందుకు వదిలేశావు?" అని ఆశ్చర్యంగా అడిగింది రేఖ.

"నా కలలు వేరు. ఇంతకాలం కాలక్షేపం కోసం ఆ ఉద్యోగం చేస్తున్నాను. భర్తను, ఇంటిని, పిల్లలను చూసుకోవడమే గృహిణికి పెద్ద ఉద్యోగం. ఇటు గృహ బాధ్యతలు, అటు ఉద్యోగం అంటే రెండు నావల మీద ప్రయాణం. ఎందుకా కష్టం" అంది నవ్వుతూ.

ఈ పిల్ల లోకానికి భిన్నంగా ఉందే. స్త్రీలు ఈ రోజుల్లో ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నారు. మరి అనసూయ ఉన్న ఉద్యోగానికి ఉద్వాసన పలికింది. మూర్ఖురాలు అని కూడా భావించింది. పెళ్ళి

---

## నువ్వు నవ్వితే బ్రతుకు స్వర్గం

**నా** కంటి చివర నీటిచుక్క
  నీ కోసమే నిరీక్షిస్తూ నేల రాలింది... జాలిగా!
ఎద సవ్వడిలో వినిపించే నీ వలపు హోరు
  విరహ వేదనలో మారుతోంది... జ్వాలగా!
నిరీక్షణలో కరిగే కాలం
  గుండెను కోస్తోంది సుతిమెత్తగా!
ఆశల ఇంద్రధనుసు ఎన్ని వెలుగులు చిమ్మినా...
  మది మందిరంలో చీకట్లు నిండుతున్నాయి.. మెల్లగా!
స్నేహ మాధుర్యాన్ని చవిచూపిన ప్రియనేస్తమా!
నీ పెదవిపై చిరునవ్వుల దివ్వెలు వెలిగించు
కళ్ళలో కోటి కాంతులు చిందించు
గొంతులో మధుర గీతాలు పలికించు
ఎగిసిపడే హృదయంలో స్వప్న సౌధాలు నిర్మించు!
ప్రియా...!
  మూగ భావాలను భాషలో పలికించలేక
  గుండె ఊసులన్నీ నీతో పంచుకోలేక
  కమ్ముకుంటున్న దిగులు మేఘాల సాక్షిగా
  భారమవుతున్న మనసుతో చెబుతున్నాను
  'నువ్వు నవ్వితే బ్రతుకు స్వర్గం!'

-కె. సురేందర్‌రావు

చేసుకున్నా తను ఉద్యోగం వదిలేయదు అని ఆరోజే అనుకుంది రేఖ.

ఇంతకు ముందు అధికారి లేటుగా వచ్చినందుకు గట్టిగానే వార్నింగ్ ఇచ్చాడు.

సరళ వచ్చింది.

ఎందుకు లేటుగా వచ్చావు అని రేఖ సరళను అడగలేదు. దానివలన కాలహరణమే కాని ప్రయోజనం ఉండదు. అదేదో నాకు చెప్పంది, తను నమ్మదు. ఏమైనా అంటే "ఈనాటి వరకు నాకు రావలసిన డబ్బు నా మొహాన పారేయండి. మరో పనిమనిషిని చూసుకోండి" అంటుంది.

"సరళా! పిల్లాడ్ని చూసుకో. ఇప్పటికే ఆలస్యం అయింది" అంటూ అల్మారా తెరచి పర్సుకోసం చూసింది. అది ఉండవలసిన చోట లేదు. ఇల్లంతా వెతికింది. దొరకలేదు. ఆ పర్సులోనే ఆఫీసు తాళం చెవులున్నాయి. ఇప్పుడెలా? భయపడింది రేఖ.

అంతా గమనిస్తున్న సరళ "దీనికంత గాబరా ఎందుకు? పొరుగు వాళ్ళ ఇంటికి వెళ్ళి మీ మొబైల్కు రింగ్ చేస్తాను. అప్పుడు పర్సు ఎక్కడ వుందో తెలుస్తుంది" అంది.

"లాభంలేదు సరళా. ఇంటికి రాగానే నేను ఫొన్ స్విచ్ ఆఫ్ చేస్తాను. రాగిణి తీరికగా సాయంత్రాలు ఫోనుచేసి నన్ను వేపుకు తింటుంది. దాన్ని ఫోనులో భరించలేను" అంది రేఖ దిగులుగా.

ఆఫీసుకి ఫోన్ చేసి పరిస్థితి వివరించాలనుకుంది. ముందు భర్తకు ఫోన్ చేసింది. "నీ పర్సు నా దగ్గర ఎందుకుంటుంది? అయినా ఈ విషయం మీ సూపరింటెండెంట్కు చెప్పు. అతడే ఏదో పరిష్కార మార్గం చెప్తాడు" అన్నాడు శ్యామ్‌సుందర్.

"మీరేం గాబరా పడకండి. ఈరోజు జరగవలసిన మీటింగు వాయిదా పడింది. హెడ్డాఫీసు నుంచి పిలుపు వస్తే ఆఫీసరు గారు ఉదయమే వెళ్ళిపోయారు. తాపీగా వెతకండి. పర్సు దొరుకుతుంది."

పెద్ద గండం గడిచినట్టు సంతోషించింది.

కొంతసేపు రేఖ కొడుకుతో ఆడుకుంది. వాడి ముద్దు మాటలు విని ముద్దులు పెట్టుకుంది. ఒంటి గంట కావస్తుంటే రేఖకు సుమ గుర్తుకొచ్చింది. అది బస్సులో ఒంటిగంటకు వస్తుంది. ఒంటరిగానే ఇంటికి వస్తుంది. దానితోటి పిల్లల పెద్దవాళ్ళు ఆ టైమ్‌కి స్టాప్‌లో ఉంటారు. కాని సీమ ఆ భాగ్యానికి నోచుకోలేదు.

సరళతో చెప్పి బస్‌స్టాప్‌కి వెళ్ళింది రేఖ. తల్లిని చూసి సీమ ఆశ్చర్యపోయింది. ఆనందించింది. "అమ్మా! ఈరోజు మీకు సెలవా?" అడిగింది.

దారి పొడుగునా అది వాళ్ళ స్కూలు విషయాలు చెప్పసాగింది. అక్కడ తనను టీచర్లు మెచ్చుకున్న సంగతులు, తన కాపీలో వాళ్ళు ఇచ్చిన గుడ్, ఎక్సలెంట్ అన్న రిమార్కుల గురించి చెప్పింది. ఇంకా ఎన్నో సంగతులు చెప్పి పొంగిపోయింది. రేఖ హృదయం చివుక్కుమంది. ఈ పిల్ల ఎన్ని సంగతులు తల్లికి చెప్పాలని ఆరాటపడుతోందో? తను కాని, తన భర్త కాని దాన్ని చేరదీసి ఎప్పుడైనా అడిగారా? పుస్తకాలు చదువుకో, హోంవర్కు చేసుకో అనడమే గాని దగ్గర కూర్చుని అదేం రాస్తున్నదో, ఏం చదువు

## అభాగ్య నగరం

**అ**దుగదుగో అల్లదుగో భాగ్యనగరం
అరాచక, తీవ్రవాద పిశాచాలకు ఆరామం
హుస్సేన్‌సాగర్‌లో నిస్సహాయంగా నిలుచున్న 'బుద్ధ'
మరో టార్గెట్
అంతర్జాతీయ తీవ్రవాద కలాపాలకు అతిపెద్ద
మార్కెట్

## సత్యం

**పు**ట్టుక సహజం
మరణం మరింత సహజం
జనన మరణాల మధ్య
జంతర్ మంతర్ ఈ జీవితం

## నేటి విద్యార్థి

**కా**లేజీలో 'ర్యాగింగ్'
అదయ్యాక బస్టాపులో 'ఈవ్‌టీజింగ్'
చీకటి పడేసరికి
సహ బలాదూర్లతో
బార్లో బైఠాయింపు

## సరిహద్దు మిత్రుడు

**జి**న్నా వారసుడు
జిహద్ ప్రేమికుడు
భారత బ్రతుకుల్లో
బూడిద మిగిల్చే భీకరుడు

-బి.వి. శివప్రసాద్

తున్నదో చూశారా? అందుకు సమయం ఏదీ? మగ్గంలో కందెనలా పనిలో సతమతమవడమే మిగులుతోంది. బాల్యంలో నీమ ఏటి కోల్పోతోంది? ముఖ్యంగా తాను ఏమి కోల్పోతోంది?

తన ఉద్యోగం వలన అదనంగా మూడు నాలుగు వేల రాబడి ఉంది. తను సొంత ఖర్చుల కోసం సంపాదించడంలేదు. పిల్లల కోసమనే తను కష్ట పడుతున్నది. అందువలన తను పెద్దగా పట్టించుకోలేకపోతున్నది. ఇది నేరం కాదు. ఈనాటి పరిస్థితుల్లో గృహిణులు ఉద్యోగాలు చేయాలి.

రేఖ తనను తను సమర్థించుకుంది.

"ఉహు, నిన్ను నీవు సమర్థించుకోవడం కాదు. నీవు ధార్మిక, సాంసారిక, సాంస్కృతిక భావజాలాలకు ప్రాధాన్యతనివ్వక, ప్రాకృతిక విలువలను ఉపేక్షించి, భౌతిక సుఖ సమృద్ధులకు ప్రాధాన్యతనిస్తున్నావు.

## నా గొడవ

**నా** గొడవ,
చెత్త కుండీలో పసిగుడ్డు
ఆర్తనాదం ఒక్కటే
ఎవరికీ తలకెక్కని వ్యథ
నేల తల్లి పొత్తిళ్లలో
రియల్ ఎస్టేట్ ఊచలు
నేలను నిలువునా చీల్చే
ఇనుప ముల్ల కంచెలు
మిగులుస్తాయా?!
రేపటి తరానికి
సేద్యపు గురుతులు
చీకటి ధనం వెలుతురులో
పైరు భూములను
బీడు నేలలుగా మార్చే
భూ బకాసురుల సాక్షిగా
రేపటి రైతుల
బ్రతుకు ఛిద్రమై
వలసపక్షులై ఎగిరిపోయే
రంగుల చిత్తరువు
మొగ్గతొడగక ముందే
వింటారా! నా గొడవ
యికనైనా...

–జాగరపు శంకరరావు

ఒకదాని కోసం పరుగులు తీస్తూ వేరొకదానికి దూరమౌతున్నావు. తల్లిగా మొదటి బాధ్యత పిల్లలను సంరక్షించడం. తల్లి ఒడే బిడ్డకు మొదటి బడి. తల్లిగా తన పిల్లలకు నేర్పవలసినవి ఎన్నో ఉన్నాయి. నీ బాధ్యతను నీవు పూర్తిగా విస్మరించావు. ఆశకు అంతెక్కడ? పొరుగువాడి సంపాదనలు చూసి అయ్యో మనకు లేవే అని బాధపడతాము. నిన్న కలర్ టీవీ కావాలనుకున్నావు, కొన్నావు. నేడు పాత స్కూటరా? కొత్త మోటారు సైకిల్ కావాలనుకున్నావు. కొన్నావు. రేపు మరేదో కొనబోతున్నావు. ఇవి అవసరం కాదా అని ప్రశ్నిస్తావు. అసవరమే, కాని ఏది ముఖ్యం, ఏది ముఖ్యం కాదన్నది ప్రశ్న. పిల్లలలో నైతిక విలువలను పెంపొందింపజేసేది, వారిని సన్మార్గంలో పెట్టేది, వారిలో దేశభక్తి ఉగ్గుపాలతో నేర్పేది, సమాజం కోసం ఉపయోగపడేది చూడవలసిన బాధ్యత తల్లిది. ఆ తల్లి పట్టించుకోకపోతే వారు పెడదారులు పడతారు. సంఘానికి, సమాజానికి హాని కలిగిస్తారు. ఎప్పటికప్పుడు బ్యాంక్ బ్యాలన్స్ ఎంత పెరిగింది, ఎన్ని అధునాతన గృహ పరికరాలను కొన్నాను అని లెక్క చూసుకునే అల్ప సంతోషివి. రేపు నీ పిల్లలు బాల్యంలో మాకేం చేశావు? ఆయాలకప్పగించావు. ఇప్పుడు మేం నిన్నెందుకు చూడాలి అని నా వృద్ధాప్యంలో ప్రశ్నిస్తే, వారికి సమాధానం ఇవ్వడానికి నీ వద్ద ఏముంటుంది? పోనీ ఎప్పుడైనా ఆత్మావలోకనం చేసుకునేందుకు నీకు సమయం దొరికిందా? యంత్రంలా పనిచేసి డబ్బు పోగుచేయడమే నీ జీవిత లక్ష్యమా?" రేఖను ఆమె అంతరాత్మ నిలదీసింది.

రేఖకు జ్ఞానోదయమైంది.

అంతవరకు వృద్ధాప్యంలో మగ్గుతూ వేరే వుంటున్న అత్త మామలను వెంటనే ఇంటికి తీసుకువచ్చి వారికి సేవ చేయాలన్న కోరిక కలిగింది.

భర్త ఇంటికి రాగానే "ఏమండీ, ఓ మంచి మాట చెప్పనా?" అంది రేఖ.

ఆరోజు ఆఫీసుకి టైమ్‌కు వెళ్ళలేక, పర్సుపోయి కొంతసేపు టెన్షన్‌లో ఉంది. బహుశా ఆఫీసులో ఆమెకు చీవాట్లు తప్పి ఉంటాయి అనుకున్నాడు శ్యామ్ సుందర్.

"నేను ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నాను. ఇకమీదట మీ అమ్మా నాన్నలు మనతోపాటే ఉంటారు. రేపు ఉదయమే మన ప్రయాణం. వారిని వెంటనే ఇక్కడకు తీసుకురావాలి" అంది రేఖ. ■